విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 22, మే 2025.   4 పేజీలు



భూగర్భ పనులలో జాగ్రత్తలు వహించండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు:నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పొదలకూరు రోడ్డు వెంబడి నూతనంగా చేపడుతున్న భూగర్భ గ్యాస్ పైపులైను పనులలో అత్యంత జాగ్రత్తలు వహించాలని ఏ.జీ.పీ సిటీ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు.నగరపాలక సంస్థ కార్యాలయం కమిషనర్ చాంబర్లో కంపెనీ ప్రతినిధులు బుధవారం కమిషనర్ ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పైపులైను ఏర్పాటు పనులను రోజూవారీగా ఇంజనీరింగ్ విభాగానికి ముందస్తుగా తెలియజేయాలని సూచించారు. నిర్దేశించిన మేరకు మాత్రమే పైపులైను నిర్మాణ పనులను చేపట్టాలని, భూగర్భ డ్రైను, కార్పొరేషన్ తాగునీటి పైపులైన్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు వహించాలని కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ ను కలిసిన వారిలో కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ కళ్యాణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎంపీ వేమిరెడ్డి సహకారంతో

జిల్లాకు బిఎస్ ఎన్ ఎల్ టవర్స్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు:నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, టెలికం అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నెల్లూరు జిల్లాకు 35 బిఎస్ ఎన్ ఎల్టవర్స్ మంజూరు అయ్యాయి. ఇటీవల నెల్లూరులోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్ అధికారులతో టెలికం అడ్వైజరీ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో నెట్‌వర్స్ సమస్యలపై ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. అలాగే టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. వీటన్నింటిపై చర్చించిన ఎంపీ, అధికారులు.. నెట్‌వర్క్ సమస్యల పరిష్కారంపై దృష్టికి సారించాలని తీర్మానించారు. ఈ మేరకు 35 టవర్లు మంజూరు అయ్యాయి. టవర్ల ఏర్పాటుతో నెట్‌వర్క్ సమస్యలు పరిష్కారం కానున్నాయి.

పారిశుధ్య కార్మికుల మస్టర్ హాజరును

ప్రతిరోజూ పర్యవేక్షించాలి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతిరోజు జరిగే పారిశుధ్య నిర్వహణ పనులకు హాజరయ్యే కార్మికుల మస్టర్ హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓనందన్ సచివాలయ వార్డు శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధుల హాజరును సంభంధిత శానిటేషన్ అధికారులు, వార్డు సచివాలయం శానిటేషన్ కార్యదర్శి, మేస్త్రీలు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్మికుల మస్టర్ హాజరును పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి పరిశీలించాలని,విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారికి నోటీసులు జారీ చేసి, విధుల నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.పట్టణ పురపాలక శాఖమంత్రి డాక్టర్ పి. నారాయణ సూచనల మేరకు సచివాలయం పరిధిలో వారంలో కనీసం ఐదు రోజులు తప్పనిసరిగా ఫాగింగ్ ప్రక్రియను, దోమల నివారణ పిచికారి మందులను స్ప్రేయింగ్ చేయించాలని ఆదేశించారు. దోమల నివారణ కోసం చేపడుతున్న ఫాగింగ్ ప్రక్రియలో శానిటేషన్ మేస్త్రీలు విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పరిధిలోని ఫాగింగ్ మిషన్ మరమ్మతులకు గురైతే సమీప సచివాలయం నుంచి మిషన్ను తీసుకుని, సమయానుకూలంగా వినియోగించుకుంటూ క్రమం తప్పకుండా అన్ని డివిజన్లలో ఫాగింగ్ ప్రక్రియ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు..డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న కాలువలు, పెద్ద కాలువలు మొత్తం డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని తెలిపారు. అవసరమైన డ్రైను కాలువల్లో గ్యాంగ్ వర్క్ చేపట్టి కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, పిచ్చి మొక్కలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్ల నుంచి పేరుకుపోయిన సిల్ట్ ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోయిందని, వాటి పూర్తి నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు.రోడ్లపై నిరూపయోగంగా ఉన్న కేబుల్ వైర్లు, వ్యర్థాలు, భవన నిర్మాణ సామాగ్రి, వాడకంలో లేని వాహనాలను తొలగించేందుకు ప్రతిరోజూ చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో వెటర్నరీ వైద్యులుడాక్టర్ మదన్ మోహన్, మలేరియా విభాగం అధికారి జిజియాబాయి, సూపరింటెండెంట్ సులోచన, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నెలరోజులపాటు

యోగాపై అవగాహన నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లాలో రాబోయే నెల రోజులపాటు యోగా అవగాహన కార్యక్రమాలునిర్వహించి ప్రజలను భాగస్వామ్యులు చేయాలని జిల్లా కలెక్టర్‌ఆనంద్ అధికారులకు సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా చేపట్టాల్సిన యోగా అవగాహన కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్న నేపథ్యంలో, యోగా ప్రాధాన్యతను ప్రజలందరికీ తెలిసేలా జిల్లావ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు నేటి నుంచి జూన్ 21 వరకు షెడ్యూలు ప్రకారం నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి, జడ్పీ సీఈవో, డిఎం అండ్ హెచ్వో, ఆయూష్ శాఖల అధికారులు 30రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించేలా షెడ్యూలు తయారు చేయాలన్నారు.ఎంపీడీవోలు అందరూ మండల స్థాయిలో ఒక ప్రత్యేక యోగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ స్థాయిలో కూడా స్థానిక ప్రజలకు యోగా ప్రాధాన్యతను వివరించాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు అందరూ వారి శాఖల పరిధిలో సిబ్బందికి కూడా అవగాహన కల్పించేలా యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా, డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ యోగా అవగాహన కార్యక్రమాల్లో తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో జిల్లాలో 30 రోజులపాటు యోగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ప్రతి ఒక్కరిని కూడా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

అధ్వానంగా కొమ్మలపూడి రోడ్డు

- ప్రభుత్వాలు మారిన వాహనాచోదకుల ఇదే దుస్థితి - రైల్వే బ్రిడ్జి కింద రోడ్డు వేయాలని మూడు గ్రామస్తులు విజ్ఞప్తి

విశాలాంధ్ర:-మనుబోలు: మనుబోలు మండల కొమ్మలపూడి కింద రోడ్డు అద్వానంగా దర్శనమిస్తూ ప్రమాదాలకు నిలయంగా మారింది.ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నా ఈ రోడ్డుపై దృష్టి పెట్టే నాధుడే లేడు అంటూ విమర్శలు వస్తున్నాయి. వర్షం వస్తే రైల్వే బ్రిడ్జి కింద బురదమయం అవుతుంది వాహన రాకపోకలకు భారీ అంతరాయం ఏర్పడుతుంది. అంతేకాకుండా ఎన్నో వాహనాలు బ్రిడ్జి కింద ఇరుక్కుపోవడంతో తిరిగి జగన్ కాలేజీ రోడ్డు మీదగా వెళ్ళవలసి వస్తుంది. వర్షాకాలంలో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకాన్ని తలపిస్తుంది. వాహనదారులు పడి గాయాలపాలై ఆసుపత్రి పాలవుతున్నారు. నిత్యం మూడు గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అటు ధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోడంలేదు. ఇటీవల పలు వాహనాలు ప్రమాదాలకు గురై అధికారులు దృష్టికి కూడా తీసుకుని వెళ్లారు. అయినా ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం. రైల్వే కాంట్రాక్టర్లు బ్రిడ్జి కింద కంకర అడ్డదిడ్డంగా వేయడంతో వాహనాదారులు జారిపడుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న కంకరను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైయినా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించి కొమ్మలపూడి రోడ్డుకు మోక్షం కల్పించాలని ముద్దుమూడి, చెరుకుమూడి కొమ్మల పూడి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

లోపలి పేజీలలో....

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మహానాడు : వేమిరెడ్డి దంపతులు ..... 4లో

మాజీ మంత్రి అనిల్‌పై డిప్యూటీ మేయర్ మండిపాటు ... 3లో

ధనకడ్ వ్యాఖ్యలు ఆక్షేపణీయం ... 3లో

హనుమాన్ ర్యాలీ అడ్డుకోవడం అమానుషం: బీజేపీ నేత బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు: మదనపల్లిలో నిర్వహించిన హనుమాన్ ర్యాలీ అడ్డుకోవడం,మెడలో కాషాయ కండు వాలును పట్టి లాగడం పోలీసుల లాఠీచార్జిని బిజెపి నేత ఏఎంసి డైరెక్టర్ బాల శీను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం కాగితాల పూరు గ్రామ తమ నివాసంలో మీడియాతో మాట్లాడుతూమదనపల్లిలో శనివారం నిర్వహించిన హనుమాన్ ర్యాలీలో హిందూ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేశారు.అవసరం లేకుండా లాఠీచార్జి చేసి హిందువుల ర్యాలీనీ అడ్డుకున్నారు.హెల్మెట్లు ధరించి ర్యాలీ నిర్వహించాలనడం దేశ చరిత్రలోనే ఆశ్చర్యకరమైన పోలీసుల నిబంధనపోలీసులు ఆంక్షలు విధించిన మార్గానికి 3 కిలోమీటర్ల ముందు ర్యాలీని ఆపేసారు. పోలీస్ ఆజ్ఞలను ఉల్లంఘించారని కేసు ఎలా పెట్టారో రాష్ట్ర హెూంమంత్రి హిందువులకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.మెడలో కాషాయ కండువాలు లాగేసి.మహిళల మీద దురుసుగా ప్రవర్తించడం భక్తులను లాఠీలతో తరుముకుంటూ పోవడం ఎవరో మెప్పుకోసం చేసినట్లు ఉంది.హిందువులు ర్యాలీ ఎలా చేసుకోవాలో పోలీసులే నిర్దేశించడం హిందూ సమాజాన్ని అవమానపర్చడమే .. హనుమాన్ ర్యాలీ పై మదనపల్లి పోలీసుల వైఖరి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తుంది. . ఇటువంటి సంఘటనలు చూస్తుంటే ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏపీ రెసిడెన్షియల్‌కు బలిజ పాలెం స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర -ముత్తుకూరు: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఏపీ రెసిడెన్షియల్ ప్రవేశ పరీక్షల్లో మండలంలోని బలిజ పాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 6 మంది అర్హత సాధించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ కుమార్ తెలిపారు. ఏపీ రెసిడెన్షియల్ ప్రవేశ పరీక్షలకు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంట్రన్స్ పరీక్షలు రాశారన్నారు. ఈ పరీక్షలు నాలుగవ తరగతి చదువుతూ ఉన్న పిల్లలు మాత్రమే ప్రవేశ పరీక్షకు అర్హులన్నారు. దీంతో తమ పాఠశాల విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్ష రాయడం జరిగింది అని తెలిపారు. ఈ ఎంట్రన్స్ పరీక్షల ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. అందులో నాగచరణ్ , దివేష్ ,శివ కుమార్ , అఖిల్ ముగ్గురికి ఓజిలి మండలంలోని చిలమాన్ చేను బాలుర రిసెంచలనందు సీట్లు వచ్చాయని తెలిపారు. అలాగే బాలికలు దీపిక, విధుర లకు వెంకటగిరి రెసిడెన్షియల్ స్కూల్ లో సీట్లు వచ్చాయని తెలిపారు. అలాగే నగ్మా కు ఆత్మకూరు రెసిడెన్షియల్ స్కూల్ లో సీటు వచ్చిందన్నారు . తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా పలువురు అర్హత సాధించి ఆ రెసిడెన్షియల్ పాఠశాలలో కూడా చేరడం జరిగింది అని తెలిపారు. గత 8 ఏళ్లుగా ముత్తుకూరు బలిజ పాలెం కు చెందిన తమ పాఠశాల విద్యార్థులు అనేకమంది ఏపీ రెసిడెన్షియల్ కు, నవోదయ కు కూడా అర్హత సాధించి సీట్లు పొందారని తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంట్రన్స్ పరీక్షల్లో అర్హత సాధించడం పై పలువురు అభినందించారని ఆయన తెలిపారు. అలాగే స్థానికుల సహకారం కూడా తమకు లభించడం వల్లే తాము విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది అని తెలిపారు.

ఉత్తరక్రియల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దగదర్తి : మండల కేంద్రం దగదర్తి కి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నం చిన్న కొండపనాయుడు ఉత్తరక్రియల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధ వారం పాల్గొని నివాళులు అర్పిం చారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బిట్రగుంట అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తాం

విశాలాంధ్ర- బిట్రగుంట: పెన్షనర్ అసోసియేషన్ బిట్రగుంట సభ్యులు రైల్వేకార్మిక సంఘం నాయకుడు డాక్టర్ మర్రిరాఘవయ్యను బుధవారం గూడూరులో కలవడం జరిగినది. బిట్రగుంట రైల్వేసమస్యల్లో భాగంగా విక్రమసిం హపురిని బిట్రగుంటలోఆపాలని విన్నవించడంతో వారు సానుకూలంగాస్పందించిరైల్వే జనరల్ మేనేజరుతో మాట్లాడతారని హామీ ఇచ్చినారు. అంతేకాకుండాబిట్రగుంటలో ఉన్నటువంటి వీకెండ్ ల్యాండ్ ఏదో ఒక ప్రాజెక్టును ఎస్టాబ్లిష్ చేసి బిట్రగుంటఅభివృద్ధికి తోడ్పడుతాననిఅవసరమైతే చైర్మన్ రైల్వేబోర్డుతో కూడా మాట్లాడుతానని హామీఇచ్చారు. అలాగే మినిస్ట్రీ ఆఫ్ రైల్వేతో కూడామాట్లాడుతానన్నారు.త్వరలో సింహపురి ఎక్స్‌ప్రెస్ కూడా మళ్లీ రిహాల్ట్ ఇప్పించిఅన్ని రైళ్లుబిట్రగుంటలోఆగేవిధంగా జనరల్ మేనేజర్ తో మాట్లాడుతాన నిహామీ ఇవ్వడంతో బిట్రగుంట బ్రాంచ్ అసోసియేషన్ చైర్మన్ చెంచయ్య,సెక్రెటరీ గోవిందరాజులు, వర్కింగ్ చైర్మన్ యన్.యస్.యాదవ్ కమిటీసభ్యులుధన్యవాదాలు తెలిపారు.

ధనకడ్ వ్యాఖ్యలు ఆక్షేపణీయం - రాజ్యాంగ వ్యవస్థలపై దాడి: సంజయ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అత్యున్నత న్యాయవ్యవస్థ పై అనుమానాలు కలిగే విధంగా ఉపరాష్ట్రపతి ధనకడ్ , రాజ్యాంగ బద్ధమైన ఉన్నత పదవిలో ఉండి సుప్రీంకోర్టు నియమించిన న్యాయమూర్తులు కమిటీకి చట్టబద్ధత లేదని వ్యాఖ్యానించడం, న్యాయవ్యవస్థలో తిమింగలాలు ఉన్నాయని పేర్కొనడం బాధ్యతా రహితమని కాంగ్రెస్ సిటీ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ కే సంజయ్ కుమార్ అన్నారు. బిజెపి ప్రభుత్వంలో కొంతమంది గవర్నర్లు, ఉపరాష్ట్రపతి ఆ పార్టీ కార్యకర్తల్లాగా వ్యవహరిస్తున్నారని, స్వయాన న్యాయవాది అయిన ధనకడ్ న్యాయవ్యవస్థ పై బురద జల్లడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సామాన్యులకు భరోసాగా, దేశంలో న్యాయం ఇంకా బ్రతికి ఉంది అనేదానికి ప్రతీకగా ఉన్న భారత న్యాయవ్యవస్థ నే కించపరిచే విధంగా న్యాయ వ్యవస్థ పై నమ్మకం కోల్పోయే విధంగా ఉపరాష్ట్రపతి ధనకడ్ ప్రవర్తించడం శోభస్కరం కాదని సంజయ్ అన్నారు. ధనఖడ్ న్యాయవ్యవస్థలో తిమింగలాలు అని పేర్కొనడం రాజ్యాంగ వ్యవస్థలపై దాడిగా పరిగణించాలని, పౌరుని ప్రాథమిక హక్కులు కాపాడుతూ,రాజ్యాంగ మౌలిక సూత్రానికి విఘాతం కలగకుండా ఎంతోమంది జడ్జీల ద్వారా అత్యున్నత తీర్పులు అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగము, భారత న్యాయవ్యవస్థ సొంతమని , అటువంటి న్యాయవ్యవస్థ పైన లేనిపోని అభాండాలు వేయడం బిజెపి ప్రభుత్వానికి అలవాటై పోయిందని మోడీ మెప్పు కోసమే ధన ఖడ్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో మోడీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ సుధీర్, రూరల్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, అడ్వకేట్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు

గుప్త నిధుల ముద్దాయికి రిమాండ్

విశాలాంధ్ర -ఉదయగిరి: గుప్తనిధుల తవ్వకాలకు పాల్పడిన నల్ల అశోక్ ను ఆత్మకూర్ కోర్టుకు తరలిస్తున్నట్లు అటవీ శాఖ రేంజ్ అధికారి బి ఎస్ కుమార్ రాజా తెలిపారు. బుధవారం స్థానిక అటవీ శాఖ రేంజ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దుర్గం పై గత కొద్ది రోజులుగా గుప్త నిధులు తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారంతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసామని తెలిపారు అందులో భాగంగా సోమవారం సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా వరికుంటపాడు మండలం తూర్పు బోయమడుగుల కాలనీకి చెందిన నల్ల అశోక్ మరో ఇద్దరితో కలిసి కొండపై గుప్త నిధులు తవ్వేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో సిబ్బంది వారిని వెంటాడి పట్టుకొని ప్రయత్నం చేయగా ఇద్దరు పరారయ్యారని తెలిపారు ముద్దాయి విచారించగా మరో ఇద్దరు పేర్లు తెలిపారని వారి గ్రామాల పేర్లు తెలియకపోవడంతో పరారీలో ఉన్న ఇద్దరు వ్యక్తుల సమాచారం కోసం సిబ్బంది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు ఉదయగిరి జడ్జి సెలవుల్లో ఉండడంతో ఆత్మకూరు కోర్టుకు ముద్దాయిని తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు

శ్రీనివాస రావుకి ఎస్ఈగా పదోన్నతి

విశాలాంధ్ర -నెల్లూరు: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ గా నెల్లూరు లో పనిచేయుచున్న కె.శ్రీనివాస రావుకి పదోన్నతి ఇవ్వడం జరిగింది. వారు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్.ఈ.) సివిల్, కార్పొరేట్ ఆఫీస్, తిరుపతి గా పదోన్నతి పొందారు. జిల్లా సూపరింటెం డింగ్ ఇంజనీర్ వి.విజయన్ పి.ఎం. సూర్య ఘర్, కుసుమ్, ఈవి ఛార్జింగ్ స్టేషన్స్ నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాల చంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, సోమశేఖర్ రెడ్డి, బెనర్జీ, రమేష్ చౌదరి, శ్రీనివాసులు, సుధాకర్, పరంధామయ్య, లక్ష్మీ నారాయణ, జిల్లాలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్, ఉద్యోగులు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడా సౌకర్యాల ఏర్పాటుకు కృషి

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలులోని ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రాంగణంలోరిటైర్డ్ రైల్వేఉద్యోగి పరిమి సీతారామయ్య తనతల్లి స్వర్గీయ కనక దుర్గంబ జ్ఞాపకార్థం విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా ప్రాంగణంలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తోకలిసి బుధవారం క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థినివిద్యార్థుల్లోక్రీడా ప్రతిభనుఇనుమడింపచేసేందుకు షటిల్ కోర్ట్, వాలీబాల్ కోర్ట్ తోపాటుక్రీడాసామాగ్రితదితర సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా దాత సీతారామయ్య కళాశాల సౌకర్యాలకల్పనకు ముందుకొచ్చినందుకుఆయనను కళాశాల అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

నెల్లూరులో కుళ్ళిన మాంసంతో కళ్ళు చెదిరే వంటలు
అటువైపు కన్నెత్తి చూడని అధికారులు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు:నెల్లూరులో కుళ్ళిన మాంసంతో కళ్ళు చెదిరే వంటలు.ఆహార ప్రియుల ఆరోగ్యానికి సంకటాలుపైన సువాసనలోన దుర్వాసనకుళ్ళిన మాంసానికి మసాలాకడుపులోకి పోతే పైకి పోయేలాముక్క పైన ఓలాముక్క లోపలకుళ్ళిపోలా నెల్లూరు నగరం లోని ఎంజిబి షాపింగ్ మాల్ ప్రాంతంలో ఓ బిర్యాని హెూటల్ లో కుళ్ళిన మాంసం తో బిర్యానిబాధితులు తమకు తెలిసిన ఓ మీడియా వారికి జరిగిన విషయం పై సమాచారం ఇచ్చారుఅక్కడ వీడియోలు తీసేందుకు వెళ్ళిన ఓ కెమెరా మెన్ పై హెూటల్ యజమాని బెదిరింపులు.తాను రూరల్ నియోజక వర్గం ఎంఎల్ఏ మనిషిని అని తన హెూటల్ లోనే వీడియో తీస్తావా అంటూ బెదిరింపు చేశారని బాధితులు మహిళ చిన్న బిడ్డ కావడం,హెూటల్ యజమాని బెదిరించడంతో తన వాఙ్మూలం ఇచ్చేందుకు భయపడి వెళ్ళిపోయింది. హెూటల్ సిబ్బంది కుళ్ళిన మాంసం ఆనవాళ్లు లేకుండా మాయం చేశారు. గతంలో నెల్లూరు నగరం లో బిర్యానితో పాటు పలు చోట్ల విచ్చలవిడిగా కుళ్ళిన మాంసంతో వ్యాపారం చేసేవారు. ప్రజల ఆరోగ్యంతో వ్యాపారులు. చెలగాటం ఆడారు. నగరం లో పుట్ట గొడుగుల్లా ఆహార అంగళ్లునెల్లూరు నగర కార్పొరేషన్ లోని హెల్త్ విభాగం అధికారులు,ఫుడ్ కంట్రోలర్ లు,ఇతర ఆరోగ్య విభాగం అధికారులు ఆహార తనిఖీలు చేపట్టడం లేదు కనీసం ఆ వైపు కన్నెత్తి చూస్తున్న పాపాన పోవడం లేదు.బాధితులు ముందుకు రాక పోవడం, సాక్షాలు లేకుండా కుళ్ళిన మాంసం తీసేయడం తోపూర్తి వివరాలు చెప్పలేక పోయాం.

మినీ మహానాడును జయప్రదం చెయ్యండి

విశాలాంధ్ర-రాపూరు: వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురు గొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల 22 వ తేది గురువారం మినీ మహానాడు జరుగుతుందని. నియో జకవర్గంలోని రాపూరు మండల అధ్యక్షులు,మండల నాయకులు టిడిపి నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ లు,కూటమి నాయకులు, కార్యక ర్తలు,పార్టీ అభిమానులు,ఈ నెల 22 వ తేది గురువారం సాయంత్రం 3 గంటలకు వెంకటగిరి పట్టణంలో ని పింజిలి వీరయ్య కళ్యాణ మండ పం నందు తెలుగుదేశం పార్టీ వెంక టగిరి నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించ బడుననిఈ కార్యక్రమమునకు వెం కటగిరి నియోజకవర్గ శాసనసభ్యు లు కురుగొండ్ల .రామకృష్ణ, మరి యు తిరుపతి పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గొల్ల. నరసిం హయాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరుగుతుందని మినీ మహానాడు ను జయప్రదం చేయా లని రాపూరు మండల ప్రముఖులు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన మాజీ పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి పిలుపు నిచ్చా రు.

నేడే పలమనేరులో 'తిరంగా ర్యాలీ'

విశాలాంధ్ర-పలమనేరు : పాకిస్తాన్ ఉగ్ర మూకలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో భారత సైన్యం సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకొని, సైనికులకు నైతిక మద్దతు ప్రకటించడమే కాక, దాడుల్లో బాధితులైన సైనికులు, పౌరుల కుటుంబాలకు సంఘీభావంగా పలమనేరు లో తిరంగా ర్యాలీ నిర్వహించనున్నారు.ఈ ర్యాలీ గురువారం ఉదయం 9.30 గంటలకు స్థానిక ఎన్టీఓ హెూం నుండి ప్రారంభమవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సమైక్యతతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ తప్పకుండా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

గుండెపోటుతో మండల సర్వేయర్ మృతి

విశాలాంధ్ర- కలువాయి :కలువాయి తాసిల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న, షేక్ హజరతయ్య (45) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు, ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు, మండల రెవెన్యూ సిబ్బంది హజరతయ్య మృతికి నివాళులర్పించారు.

టీ ఎస్ సుకుమారన్ మృతి ఇస్కఫ్‌కు తీరని లోటు

విశాలాంధ్ర-నెల్లూరు: టీఎస్ సుకుమారన్గత 50సంవత్సరాలకు పైగా భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయుడుగా రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గా జాతీయ ఉపాధ్యక్షుడు, కార్యదర్శి గా విశాఖ నగరం అనేక సందర్భాలలో జాతీయ స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఇస్కఫ్ కి అర్థం చెప్పిన వ్యక్తి స్నేహిశీలి కేరళలో జన్మించి విశాఖలో బి యస్ యన్ యల్ ఉద్యోగి గా స్థిరపడిన కామ్రేడ్ టీ ఎస్ సుకుమారన్మంగళవారం రాత్రిమరణించారు అన్న వార్త చాలా బాధాకరమైనది, అందరిని కలిచివేసింది ఆయన మరణించినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇస్కఫ్ రాష్ట్ర నాయకులు కార్యకర్తల మనసుల్లో బ్రతికే ఉంటాడని అయన ఆత్మకు శాంతి చేకూరాలని నెల్లూరు జిల్లా సమితి తరుపున అధ్యక్షులు ఎస్వి రమేష్ బాబు, కార్యాదర్శి వి రామచంద్ర మూర్తి, రాష్ట్ర సమితి సభ్యులు కె దయాశంకర్ తదితరులు సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తు ఇటీవల మదనపల్లిలో జరిగిన 20వ రాష్ట్ర మహాసభలలో ఆయనతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఒకప్రకటన విడుదల చేశారు.

అంత్య క్రియలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని గోనుపల్లి గ్రామ అరుందతీయ వాడ లోబుధవారం రోడ్ ప్రమాదం లో మృతి చెందిన కరిపం ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000 రూపా యలు ఆర్థిక సహాయం అందజేసిన చేసిన గోనుపల్లి టీడీపీ నాయకుడు ఈగా రాజరెడ్డి.గోనుపల్లి లో పేద ప్రజలకు నేనున్నాని దాతృత్వం తో అర్థిక సహాయం అందజేస్తున్న సేవా కార్యాక్రమాలకు ఈగా రాజా రెడ్డి స్థానిక ప్రజలు అభి నందనలు తెలి యజేసారు.ఈకార్యక్రమం లో యూ నిట్ ఇంచార్జి వడ్లపల్లి సింహాద్రి పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ 34వ వర్ధంతికి డీసీసీ నివాళులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:దివంగత మహానేత,మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ34వ వర్ధంతి సందర్భంగా డీసీసీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు ఇందిరాభవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతదేశ ఆధునిక సాంకేతిక నవనిర్మాత. టెక్నాలజీ రంగంలో పెద్ద ఎత్తున సాంకేతిక విప్లవం తెచ్చిన మహా నాయకుడు. యువతకు స్ఫూర్తి దాత. భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయసులో భారత ప్రధానమంత్రి అయిన అతి పిన్న వయస్కుడు. శ్రీలంక కి చెందిన తమిళ తీవ్రవాదులు చేసిన మానవ బాంబు దాడిలో మరణించారు. ఈయన వర్ధంతి మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది.అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రపంచ పఠంలో భారత దేశానికి కీర్తి ప్రతిష్టలు,తగిన గుర్తింపు తెచ్చి పెట్టిన,మహానేత, స్వర్గీయ రాజీవ్ గాంధీ34 వ,వర్ధంతి సందర్భంగా ఆమహానేత కు ఘనమైన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని అన్నారు. పై కార్యక్రమంలో కోవూరు ఇంచార్జ్ ఏటూరి శ్రీనివాసరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు తలారిబాల సుధాకర్, నెట్రాంబాక మోహన్ రెడ్డి,పప్పర్తి గణేష్ బాబు, రూరల్ అధ్యక్షులు హుస్సేన్, అల్లావుద్దీన్, మహిళా అధ్యక్షురాలు సోనియా నసీమా,మోహన్, శ్రీరాములు, చంద్రశేఖర్ రెడ్డి,మంజుల, రిజ్వాన, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి అనిల్‌పై డిప్యూటీ మేయర్ మండిపాటు

విశాలాంధ్ర -బ్యూరో నెల్లూరు: మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్.మాజీమంత్రివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అనిల్ కుమార్ యాదవ్ పై నెల్లూరు నగరలో తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఇటీవల జరుగుతున్న పలు రాజకీయ అంశాలకు సంబంధించి పలు సంచలనాత్మకమైన అంశాలను వెల్లడించారు. అనిల్ కుమార్ యాదవ్ ను మంగళం శీనుతో పోల్చారు. అనిల్ కుమార్ యాదవ్ ఇటీవల రెండు మీడియా సమావేశాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం గురించి చంద్రబాబు,లోకేష్, పవన్ గురించి దూకుడుగా మాట్లాడతాడు అనుకున్నాం.కానీ అవి ఏమిలేవు. నేను అనిల్ కలిసి ఎన్నో సంవత్సరాలు రాజకీయాలు చేసాం.తప్పని పరిస్థితుల్లో కొన్ని నిజాలు బయట పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎంతోమంది దళితులకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా విద్యను అందిస్తున్న వేమిరెడ్డి అనిల్ కు సమాధానం చెప్పాలి అన్నారు. పేదలకు ఆపన్న హస్తం అందిస్తున్న వేమిరెడ్డి సమాధానం చెప్పాలా? అధికారం అడ్డం పెట్టుకుని కోట్లు దోచుకుని దుబాయ్‌లో వ్యాపారం చేసుకునే నువ్వు కావలి సబ్ జైలులోఉన్న సాక్షి విలేకరిని ఒక్కసారన్నా పలకరించావా. ఇక్కడ తరిమేస్తే పలనాడు వెళ్ళావు. ఎన్నికల్లో ఓటమి తర్వాత నిన్ను నమ్ముకున వారిని వదిలేసి చెన్నై లో విలాసంగా బతుకుతున్నావు, నెల్లూరు లో అల్లాటప్పాగా తిరుగుతున్న నిన్ను కార్పొరేట్ నుండి ఎమ్మెల్యే,మంత్రి గా చేసిన వారిని తడిగుడ్డ తో గొంతు కోశావు. బెట్టింగ్ కేసులో పోలీసులు నన్ను నంద్యాలలో అరెస్ట్ చేస్తే చేయని పాపానికి శాసనసభ్యులు అనిల్ ను కాపాడేందుకు నేను ఆ పాపాన్ని నా నెత్తిన వేసుకున్న, మంచి జరిగితే నేను చేశా చెడు జరిగితే కార్యకర్తలు పై వేసుకుని అనిల్‌ను కాపాడం. నెల్లూరు జిల్లాలో దొరికే నాణ్యమైన క్వార్ట్ సోలార్ పరికరాల్లో, సెమీ కండక్టర్ల కు ఉపయోగిస్తారు. గతంలో 2023 2024 లో జరిగిన అరాచకాలు గురించి ఎవరిని అడిగినా చెప్తారు. చెట్లు, అడవులు, అన్ని ప్రాంతాల్లో ఈ ఖనిజాన్ని విచ్చలవిడిగా లోడి వ్యాపారాన్ని నాశనం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కు మేలు జరిగేలా వందల కోట్ల రూపాయలు వ్యయ ప్రయాసలుకు ఓర్చి వేమిరెడ్డి పరిశ్రమ ను స్థాపించాలని చూస్తుంటే అనిల్ కు చెప్పాలా. నీకు తాడు బొంగరం లేదు నీకు నియోజకవర్గం లేదు, సైదాపురంతో నీకు ఏమి సంబంధం. ఫినీ క్వార్ట్ ఒక్కటే ఎక్స్పోర్ట్ చేస్తున్నారు అని అనిల్ అంటు న్నాడు, ఫిని ఒక్కటే కాదు చాలా కంపెనీలు ఎక్స్పోర్ట్ చేస్తున్నాయి. ఫిని క్వార్ట్జ్ ఒక్కటే ఎక్స్పోర్ట్ చేస్తుంది అని నిరూపిస్తే గుండు కొట్టించుకుని,జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజకీయాలు నుండి శాశ్వతంగా తప్పుకుంటా. స్థానిక ప్రతిపక్ష నాయకులు అడ్డుకోవాలి కానీ అనిల్ ఎవరు అడగడానికి. తమ మైనింగ్ కంపెనీకి అన్నీ అను మతులు ఇచ్చింది వీపిఆర్ సహకారంతోనేనని వెంకటగిరి రాజా కంపెనీలు స్వయంగా ఓ ప్రకటన విడుదల చేశారు. నెల్లూరు నగరంలో వైసిపి కార్యకర్త బాలకృష్ణ అనే వ్యక్తి ఇల్లు అనుకొని పరిస్థితులో కూలగొడితే ఇప్పటికి కార్యకర్తను ఒక్కసారి పలకరిం చావా అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ వాహనాల రద్దుపై హర్షం: రాయపాటి

విశాలాంధ్ర-మనుబోలు: రాష్ట్రంలో రేషన్ వాహనాల రద్దు పై మండల కేంద్రమైన మనుబోలు రాష్ట్ర రైతు నాయకుడు రాయపాటి కిరణ్ హర్షనీయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. ఇకపై రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి ప్రజలు రేషన్ తెచ్చుకోవడం శుభ పరిణామం అన్నారు. గత ప్రభుత్వం రేషన్ వాహనాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మునపటి లాగానే రేషన్ దుకాణాల వద్ద సరుకులు పంపిణీ చేసేందుకు సిద్ధమైందని తెలిపారు. ఈ విషయం నుంచి ప్రజల నుండి కూడా సానుకూలంగా స్పందన వస్తుందని తెలిపారు. డీలర్ల వద్దనే రేషన్ సరుకులు తీసుకునే పద్ధతి కొనసాగించడం హర్ష నియం అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్లు, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

జనసేన పార్టీని బలోపేతం చేయండి

విశాలాంధ్ర -ఉదయగిరి: నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని భోగినేని కాశీ రావు పేర్కొన్నారు మంగళవారం సాయంత్రం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జన సైనికులకు క్రియాశీల సభ్యత్వ కిట్లను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పార్టీ పరిశీలకులు వేములపాటి అజయ్ బాబు ఆదేశాల మేరకు క్రియాశీల సభ్యత్వ నమోదు కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గంలో 4 సభ్యత్వ కిట్లను పంపిణీ చేసి జిల్లాలో మూడో స్థానంలో నిల్చుమని అన్నారు.ఈ కార్యక్రమం జనసేన పిసిట కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు సురేంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో బండారు సత్యనారాయణ నాయబ్ రసూల్ పఠాన్ రవికుమార్ కాకుటూరి రాఘవేంద్ర రామ్మూర్తి కిరణ్ కృష్ణారావు రమేష్ ప్రవీణ్ రమేష్ భాస్కర్ జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

రైల్వేస్టేషన్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



విశాలాంధ్ర-బిట్రగుంట: లిటిల్ ఇంగ్లాండుగా పిలువబడుతూ గతమెంతో ఘనంగావెలుగొంది, వర్తమానంలో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న బిట్రగుంట రైల్వే ఎన్నో కార్మిక సంఘాలు ప్రజా ప్రతినిధులు రైల్వే ఉన్నతాధికారులకు చేసిన విజ్ఞప్తుల మేరకు త్వరలో పూర్వ వైభవం సంతరించుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో గతంలో మూతపడ్డ విశ్వనాథరావుపేట నుండి రైల్వే స్టేషన్ కువెళ్లేరోడ్డు మార్గం పునర్నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇదే క్రమంలో బోగోలు పరిసర మండలాల ప్రజలను ఎంతో కాలంగా అందని ద్రాక్షలా వూరిస్తున్న 144లెవెల్ క్రాసింగ్ పై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మంగళవారం సర్వే నిర్వహించడం జరిగింది. త్వరలో నాలుగు వరసలరోడ్డును నిర్మించి కడప, బద్వేల్ రోడ్డుతో పాటు జువ్వలదిన్నెలోనిఫిషింగ్ హార్బర్, సున్నంబట్టిలోనిర్మించనున్న ఎయిర్ పోర్టు, కృష్ణపట్నం, రామాయ పట్నాలకు అనుసంధానించనున్నారు. సీనియర్ సిటిజెన్ల అభిప్రాయం మేరకు బిట్రగుంటకు పూర్వవైభవం వచ్చే పరిస్థితులు త్వరలోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే బిట్రగుంటలోని వందలాది ఎకరాల రైల్వే భూములు వినియోగంలోనికి రావడంతోపాటు, వేలమంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిలభించనుంది.

కావలిలో అమరా యాదగిరి వైసీపీ పార్టీకి రాజీనామా

విశాలాంధ్ర-కావలి: రాష్ట్ర వైసీపీ వాణిజ్య విభాగం కార్యదర్శి, మాజీ కౌన్సిలర్, 33వ వార్డ్ వైసీపీ ఇన్చార్జ్ అమర యాదగిరి పార్టీకి రాజీనామాశ్రేయభిలాషులు ,వార్డు సభ్యులుతో చర్చించి ఏ పార్టీలో చేరేది త్వరలో ప్రకటిస్తా..అమర యాదగిరి.కావలి.. 30వ వార్డు నుంచి రెండుసార్లు భారి మెజార్టీతో కౌన్సిలర్ గా గెలుపొందా. అమర యాదగిరి

లోక్ అదాలత్‌పై అవగాహన పెంచుకోవాలి

లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర-కావలి: లోక అదాలత్ పై అవగాహన పెంచుకొని కక్షలు కార్పన్యాలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని లోకఅదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్‌లో ఇవ్వటం జరుగుతుందన్నారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయ మూర్తుల ఆధ్వర్యంలో కావలిలో జరుగు లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం అందు తుందని తెలిపారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకు,ఎస్ సి,ఎస్ టీ లకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలిపారు.

జిల్లా మహానాడు ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర- బ్యూరో నెల్లూరు: ఈనెల 23న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహానాడు కార్యక్రమాన్ని నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి ఎమ్మెల్యే డి. కృష్ణారెడ్డి,పార్టీనెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు 23వ తేదీ జరిగే కార్యక్రమానికి వచ్చే కార్యకర్తలకు అవసరమైనటువంటి భోజనాలు , వెహికల్స్ పార్కింగ్, మహిళలకు ప్రత్యేకం గా కూర్చునేందుకు గ్యాలరీ దగ్గర అంశాల మీద చర్చించారు.

కుల్లూరులో క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని కుల్లూరు గ్రామంలో 23 తేదీన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు,కుల్లూరు ప్రీమియం లీగ్ నిర్వాహకులు నరాల సునీల్ బుధవారం రోజు తెలిపారు, నరాల శీ నయ్య జ్ఞాపకార్థం మండల స్థాయిలో నిర్వహించే క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా, 15,116 రూపాయలుగా, ద్వితీయ బహుమతిగా10,116లు గా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ పోటీల్లో ఆసక్తి కలిగిన వారు, 9398580477,9154038466, ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

వైభవంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ

విశాలాంధ్ర:-మనుబోలు: స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని బుధవారం వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. ఆలయ అర్చకులు హనుమాచార్యులు వేకోజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం పంచామృత అభిషేకాలు సాంప్రదాయపద్ధంగా వేదమంత్రాలతో నిర్వహించిన అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలువు తీర్చారు. భక్తులు తమ భుజాలపై దేవాలయ ఆవరణంలో పల్లకి సేవలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకొని ప్రసాదాలను స్వీకరించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మహానాడు : వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పసుపు జెండా రెపరెపలాడింది. కనుచూపుమేర పసుపు సైనికులతో కిక్కిరిసిపోయింది. కోవూరు నియోజకవర్గ మినీ మహానాడు జన జాతరను తలపించింది. మంగళవారం కోవూరులోని కల్యాణమండలంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి మినీ మహానాడులో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,జిల్లాపార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డిముఖ్య అతిథులుగాహాజరయ్యారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న నేతలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదికపై స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి సభాధ్యక్షత వహించి కోవూరు నియోజకవర్గానికి సంబంధించి పలు తీర్మానాలను ఆమోదింపజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యంత క్రమశిక్షణకు మారుపేరు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుని, ఆయనకున్న అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గతంలో ఎంపీ శాసనసభ నియోజకవర్గాలలో పర్యటించిన దాఖలాలు అరుదని,కానీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా గెలివాక ప్రతి నియోజకవర్గానికి వెళ్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కంచుకోట లాంటిదని, ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించిన కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరించారు. గ్రామ సమస్యలపై అవగాహన పెంచుకోవాలి. స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో చిత్తశుద్ధితో కృషి చేయాలి అని వివరించారు. కేవలం ప్రజాసేవ చేయడం కోసమే తాను, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చామని ఎమ్మెల్యేఅన్నారు. అవినీతిరహిత, వివాదరహిత కోవూరే నా లక్ష్యం.ఎక్కడ ఒక రూపాయి ఆశించకుండా స్వచ్ఛంగా ప్రజలకు సేవలు అందిస్తున్నాం. పార్టీలకతీతంగా ప్రజా సేవ చేస్తున్నాం. తప్పు ఎవరు చేసినా తప్పే అది ప్రతిపక్షమా స్వపక్షం అని చూడం. మాకు తెలిసిందల్లా ప్రజలకు మంచి చేయడమే.ఏ కార్యకర్తను ఏ నాయకుడిని నేను విస్మరించను. మీ సేవలను గుర్తిస్తాను. కోవూరు నియోజకవర్గంలో ప్రతి నాయకుడికి కార్యకర్తకి అండగా ఉంటాం. నాతో కలిసి నడిచిన ఏ నాయకుడికి అన్యాయం జరగదు.పదవులు శాశ్వతం కాదు. ప్రతి ఒక్కరికి దశలవారీగా పదవుల్లో అవకాశం కల్పిస్తాను. ఇసుక దోచుకోవటం గ్రావెల్ తోలుకుంటామంటే కుదరదు అక్రమాలకు నేను సహకరించను అని కుండ బద్దలు కొట్టారు. పదవులు పొందాలని చాలామందికి ఆశ ఉంటుంది, ఉండేది ఐదు పదవులు అందరికీ న్యాయం చేయలేను. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు గతంలో మండల అధ్యక్షులుగా పనిచేసి పార్టీ విజయం కోసంకృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు.పాత కొత్త నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలి. చంద్రబాబు నాయుడుఅమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలనుప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పోలంరెడ్డి దినేష్రెడ్డి,పెళ్ళకూరుశ్రీనివాసులురెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, బుచ్చి చైర్ పర్సన్ సుప్రజ, ఏటూరి శివరామకృష్ణారెడ్డి, జివిఎన్ శేఖర్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,జెట్టిగోపాల్‌రెడ్డి,మండలాలపార్టీఅధ్యక్షులుఇతరనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

టీడీపీ మహానాడు కీలక కమిటీల్లో

సభ్యులుగా ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగుదేశం పార్టీ ఈ నెల 27 నుంచి కడపలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహానాడులో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌కి అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. మంత్రి నారా లోకేష్ గారు కన్వీనర్‌గా 12 మందితో కూడిన సమన్వయ కమిటీలో సభ్యులుగా ఎంపీ వేమిరెడ్డిని ఎన్నుకుంది. అలాగే ఆర్థిక వనరుల కమిటీ మెంబర్‌గా మరో కమిటీలో స్థానం కల్పించింది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం మహానాడుకు సంబంధించిన వివిధ కమిటీలను ప్రకటించింది. మహానాడు అంతటినీ సమన్వయం చేసుకోవడం, మహానాడుకు ఆర్థిక వనరుల మద్దతు వంటి అంశాలను ఈ కమిటీలు చూస్తాయి.

జాబ్ మేళాలో రిజిస్ట్రేషన్స్ చేసుకోండి

విశాలాంధ్ర-కావలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31 వ తేదీన కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీ నందు నిర్వహించనున్న జాబ్ మేళా నందు సుమారుగా 23 కంపెనీలు పాల్గొని సుమారుగా 1200 మందికి ఉద్యోగ అవకాశాలు కావలి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమా, పాలిటెక్నిక్ మరియు బీఫార్మసీ , బీటెక్ చేసిన నిరుద్యోగ్యవతి యువకులు పాల్గొనవచ్చని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ జాబ్ మేళా లో పాల్గొనే విద్యార్థులు ఈ కింద కోడ్ స్కాన్ చేసి ఇంటర్వ్యూ కి వచ్చే రోజు రెజ్యూమ్ తీసురావాలన్నారు.

అరసం కవిత స్రవంతి పుస్తకావిష్కరణలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: విక్రమసింహపురి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావుతన ఛాంబర్ లో అరసం కవిత స్రవంతి పుస్తకాలు రెండు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం వరుసగా ఇప్పటికే 20 పూర్వ అభ్యుదయ కవులను ఈ తరం కోసం చిన్న పుస్తకాలుగా ముద్రించి పరిచయం చేస్తున్నారు. అద్దేపల్లి రామ్మోహన్ రావు కవితసంపాదకులుగా డా టేకుమళ్ళ వెంకటప్పయ్య, నెల్లూరు కు చెందిన పఠాభి కవితసంపాదకులుగా అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ వ్యవహరించారు. వైస్ ఛాన్సలర్ ఈ పుస్తకాలు ఇంకా డా టేకుమళ్ళ స్వీయ రచన మహాసేనాని గోపన్నవల ఆవిష్కరణ అవకాశం అని, త్వరలో తెలుగు రచయితలతో భాషా విషయాల గురించి ఇక్కడ కార్యక్రమం చేద్దామని సూచించారు. ఈ సందర్భంగా నెల్లూరు సాహిత్య కీర్తి పతాక డాక్టర్ పెరుగు రామకృష్ణ సాహితీ స్వర్ణోత్సవం అని, అరసం నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య, ప్రసిద్ధ చిత్రకారులు యూనివర్సిటీ లోగో సృష్టి కర్త అరవ రవిబాబు ఆధ్వర్యంలో ఆచార్య శ్రీనివాసరావు పెరుగురామకృష్ణ ను ఘనంగా సత్కరించి జ్ఞాపిక, స్వర్ణ కంకణధారణ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం మీద పెరుగు రామకృష్ణ రాసిన ఆంగ్ల కవిత వినిపించారు. ఉపకులపతి ప్రశంసించి దాన్ని పటం కట్టి పదిలపరుస్తా మన్నారు. జ అరసం తరపున జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ ఉపకులపతిని సత్కరించారు.

మేకపాటిని కలిసిన వైకాపా శ్రేణులు

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక పట్టణం లోని పంచాయతీ బస్టాండ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని స్థానిక వైకాపా నాయకులు బుధవారం కలిశారు మండలంలో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితులను వివరించారు పార్టీ నాయకులు ఐక్యమత్యం ఉంది పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ముత్తు జా హుస్సేన్ మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్ నాయకులు గడాల్సి ఎద్దాని ఖాదర్ బాషా షావుకార్ రియాజ్ ఉప్పుటూరి హరి ప్రసాద్ ఇత్తడి రమణయ్య గురువయ్య తదితరులు పాల్గొన్నారు